తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యపేట | యాద్రాద్రి భువనగిరి
బుధవారం
10 జులై 2024
పేజీలు : 08

## పది లక్షల ఎకరాలకు సాగు నీరు అందించటం

# నా ఏకైక లక్ష్యం



### తుమ్మల నాగేశ్వరరావు



ములకలపల్లి మండలం పూసుగూడెం పంప్ హౌస్ ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పంపు హౌస్ లో చేపట్టిన పనుల వివరాలను మ్యాప్ ద్వారా మంత్రికి వివరించారు. ట్రైలర్ కు సిద్ధంగా ఉన్న మోటార్లను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంపు హౌస్ లో ఏర్పాటు చేసిన మోటర్లు చైనా షాంగై కంపెనీ రూపొందించి నవని, చైనా నుండి ఆ కంపెనీ ఇంజనీర్లు రావాల్సి ఉందని వచ్చిన అనంతరం పంప్ హౌస్ ట్రయల్ రన్ నిర్వహి స్తామని తెలిపారు. అతి త్వరలో చైనా ఇంజనీర్లు రావడానికి భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నదని తెలిపారు.

వార్తా మెయిన్ ఎజీలో..

## ప్రభుత్వ పాఠశాలలో

# ఆకలి కేకలు..

- నిర్లక్ష్యపు నీడలో మధ్యాహ్న భోజన పథకం
- పాఠశాలలు ప్రారంభమై నెలకావస్తున్నా.. వండే దిక్కులేని వైనం
- పట్టించుకోని విద్యాశాఖ



చంద్రుగొండ జులై 9 (జనంసాక్షి ) : " అ..అంటే అమ్మ అని చదువుకునే పాఠశాలలో అ..అంటే ఆకలి అనే ఆర్త నాదాలు వినిపిస్తున్నాయి. బడులు ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా.. నేటికీ విద్యార్థుల్లో ఆకలి మంటలే తప్ప పొయ్యి మండిన దాఖలాలు లేవు" ఇక వివరాల్లోకి వెళితే...

మిగతా 2లో..






## ఆగని నల్ల మట్టి

# అక్రమ దందా



వార్తా మెయిన్ ఎజీలో..

నల్ల మట్టిని ఇటుక బట్టీల యాజమాన్యం అక్రమంగా యథేచ్ఛగా తరలిస్తున్నారు. స్వంత పట్టా కలిగిన భూముల్లో కూడా మట్టి తవ్వకాలు చేపట్టాలంటే రెవెన్యూ, మైనింగ్ డిపార్ట్ మెంట్ నుంచి అనుమతులు తీసుకోవలసి ఉంటుంది. కానీ, వాటిని బేఖాతరు చేస్తూ.. మట్టి దందాకు అలవాటు పడిన కొంతమంది మట్టి వ్యాపారస్తులు యథేచ్ఛగా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆకలి కేకలు..

మండల పరిధిలోని రావికంపాడు ప్రభుత్వ యుపిఎస్ పాఠశాలలో 1 నుండి 8వ. తరగతి వరకు విద్యా బోధన జరుగుతుంది. సుమారు వందమంది పేద విద్యార్థులు ఈ పాఠశాలను నమ్ముకుని చదువులు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో గత నెల 12 నుంచి పాఠశాలలు పున ప్రారంభమై దాదాపు నెలకావస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు కావడం లేదు. పక్కా రైతు వారి గ్రామం కావడంతో ఉదయాన్నే తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్ళిపోతుంటారు. ఈ క్రమంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం తల్లిదండ్రులకు ఒక వరం లా మారింది. ప్రస్తుతం ఇదే పథకం సక్రమంగా అమలు కావడం లేదని ఆరోపణలను మూట కట్టుకుంటుంది.

-ఆ\ 'ష్ఠెఛ్ఠె ఛ్ఞెఠ్ఞాఠ్ఞ-

పిల్లల ఆకలిని తీర్చే మధ్యాహ్న భోజన పథకానికి నిత్యవసర సరుకులు కూరగాయలు తెచ్చుకునే బాధ్యత వంట చేసే వారిపై ఉంటుంది. ఆర్థికంగా అంతంతమాత్రంగానే ఉండే వంటలక్కలు కిరాణా, కూరగాయల దుకాణాలలో అప్పులు చేసి విద్యార్థుల కు వండి పెడుతుంటారు. నెల నెల సక్రమంగా బిల్లులు రాక భారీ మొత్తంలో అప్పులు పేరుకు పోతుంటాయి. దీంతో దుకాణా దారుల ఒత్తిడి వంట చేసే వారిపై పడుతుంది. ఈ క్రమంలో వంటలు చేసే వారిపై పని ఒత్తిడి, ఆర్థిక భారం వెరసి మానసికంగా ఇబ్బందులు పడుతుంటారు. ఈ ఇబ్బందులను తట్టుకోలేక వంటలు చేసేందుకు ఎవరు సాహసించడం లేదనే విమర్శలున్నాయి. రావికంపాడు పాఠశాలలో భోజన పథకం సక్రమంగా అమలు జరగకపోవడానికి అసలు కారణం కూడా ఇదేనని గ్రామస్తులు అంటున్నారు. నెల రోజులుగా సమస్య పరిష్కారం కాకపోవడంతో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారిని జనంసాక్షి వివరణ కోరగా.. ఈనెల 8 న వంట చేసే వారిని ఏర్పాటు చేశామన్నారు. అయితే తెల్లారి ఉదయం అధికారులు ఏర్పాటు చేసిన మనిషి వంట చేసేందుకు రాకపోవడం గమనార్హం.

## నామినేటెడ్ పోస్టులలో ముదిరాజులకు అవకాశం ఇవ్వాలి..

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గెలుపులో ముదిరాజుల కీలకపాత్ర...**

**సముచిత స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నాం**

**ముదిరాజు సంఘం రాష్ట్ర నాయకులు బాస బోయినర్ భాస్కర్..**

కోదాడ, జనం సాక్షి:



రైతులు పంట పండించుకోవడం కోసం వర్షం కోసం ఏ విధంగా అయితే ఆకాశం వైపు చూస్తున్నారో అదేవిధంగా ముదిరాజులు సమస్యల పరిష్కారం కోసం ఉత్తం దంపతుల వైపు చూస్తున్నారు అని ముదిరాజ్ రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గెలుపు కోసం ముదిరాజ్ కులస్తులు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో ముదిరాజు కులస్తులు అనేక అవమానాలకు గురైనారని తెలిపారు. నియోజకవర్గంలో ముదిరాజులను ఓటు బ్యాంకు గానే వాడుకున్నారు. ఇంతవరకు ఎటువంటి పదవులు కూడా మా కులస్తులకు అందించలేదని ఆయన అన్నారు. ముదిరాజులకు నామినేటెడ్ పోస్టులను ఇవ్వాలని కోరారు. అందుకే మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

## తండాల్లో ఘనంగా దాటోడీ

కారేపల్లి, జూలై09(జనంసాక్షి) :



కారేపల్లి మండలంలోని తండాల్లో దాటోడి(సీత్లా) వేడుకను ఘనంగా నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్క చేయక ఊరి పొలిమేర్లలో నెలకొల్పిన సీత్లా భవాని విగ్రహాల వద్దకు ఊరేగింపుగా చేరుకోని దేవతలను పూజించి నైవేద్యాలను సమర్పించారు. దేవతలకు కోళ్లు, మేకలు బలిచ్చి వాటి పైనుంచి పశువులను దాటించారు. అలా చేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండుతాయని బంజారా నమ్మకం. పండుగను వెంకటసాయినగర్, విశ్వనాథపల్లి, సీతారాంపురం, సామ్యాతండాలలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్దలు లక్ష్మన్‌నాయక్, రాంబాబు, ఈశ్వర్, నాగేశ్వరరావు, సీతారాములు, బిచ్చానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు..



మణుగూరు, జులై 09 (జనంసాక్షి)

ప్రజలే నాతోబుట్టువులు ప్రజలకు సేవ చేయడం నా కర్తవ్యం అని చెప్పిన ఏకైక మహిళ నాయ కురాలు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అని భద్రాద్రి జిల్లా ఎన్ సి డబ్ల్యూసి మహిళా కాంగ్రెస్ నాయకురాలు గోగినేని వరలక్ష్మి అన్నారు. మంగళవారం మణుగూరు మండలంలోని మహిళా కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలిసారిగా 2004లో రాజకీయ రంగ ప్రవేశం చేసి 2009లో ములుగు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిచి తన సత్తాను చాటారు. ఆనాటి నుంచి నేటి వరకు ఎన్నో పదవులను అలంకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టి మహిళా నాయకురాలుగా రాజకీయ జీవితంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచు కున్నారు. 2020లో కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా తెలంగాణ, ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఉన్న సుమారు 400 గ్రామాలను సందర్శించి వారికి నిత్యవసర సరుకులు, పప్పు, బియ్యం, మాస్కులను పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎంతోమంది మహిళ నాయకులకు ఆదర్శంగా నిలిచారు. రాజకీయంతో పాటు ఎంతోమంది పేదలకు సేవ చేయటానికి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి. నజీమా, ఈ. ద్వాలి ,జి. కవిత, ఎస్.కె షబానా, పావని, లక్ష్మి, రామలక్ష్మి ,రచన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కాటం యాదమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల జూలై 09(జనం సాక్షి):

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం లో మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న తల్లి కాటం యాదమ్మ మంగళవారం నాడు మరణించడం జరిగింది.ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఆయన వెంట చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,నర్రా మోహన్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమమా రెడ్డి,పిషాటి మాధవరెడ్డి,దేశబోయిన మల్లమ్మ పాపయ్య,అంతటి నరసింహ,చిన్న మల్లయ్య సిపిఎం నాయకులు జిట్ట నగేష్,లడే రాములు,శిశు పాల్ రెడ్డి ఆవుల యాదయ్య, దుబ్బాక అమరేందర్ రెడ్డి, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, కాటం సత్తయ్య, గోలి గణేష్ సత్తిరెడ్డి లింగస్వామి నూతి వెంకన్న తెల్సూరి సైదులు సాగర్ల నాగరాజు ఆవుల సుందర్ అద్దెల లింగారెడ్డి పల్లపు బుద్దుడు ఏర్పుల పరమేష్ బెల్లి సత్తయ్య వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రమణ కుటుంబానికి బాసటగా నిలిచిన టీఎస్ జెఏ

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణ కుటుంబానికి తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆర్థికంగా తోడ్పాటును అందించారు.మంగళవారం సూర్యాపేట మండలం కేటీ అన్నారంలో దశదినకర్మల ఖర్చుల నిమిత్తం రమణ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ తోటి జర్నలిస్ట్ కుటుంబం ఇబ్బందుల్లో ఉన్న క్రమంలో తమకు తోచిన విధంగా సహకరించామని తెలిపారు.రమణ కుటుంబానికి సహకరించిన, ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఇతర యూనియన్ల, తమఅసోసియేషన్‌సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ అసోసియేషన్ నుండి రూ.6 వేల నగదు, 25 కేజీల బియ్యంను అం దజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువరన్ ఆచార్యులు, హుజూర్ నగర్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చిలక సైదులు,సూర్యాపేట నియోజకవర్గ కమిటీ సభ్యులు తప్పి అనిల్, దేశగాని వెంకట్ గౌడ్, వల్దాసు శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## సూర్య తండాలో ఘనంగా సీత్ల భవాని (దాటుడు)పండుగ వేడుకలు..

**తుంగతుర్తి జులై 9 (జనంసాక్షి)**

మండల పరిధిలోని సూర్య తండా గ్రామ పంచాయితీలో మాజీ సర్పంచ్ లకావత్ యాకు నాయక్ ఆధ్వర్యంలో మంగళ వారం రోజు గిరిజనులు పూజించే సీత్ల భవాని పండుగను భక్తిశ్రద్ధలతో డప్పు,మేళతాళాలతో,గిరిజన వేషధారణ తో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారు.వివిధ రోగులబారి నుండి చనిపోతున్న పశుసంపదను కాపాడాలని కోరుతూ గిరిజనులు సప్త మాతృకలు అయినా (ఏడుగురు దేవతలు) మేరామ, తొల్జా, మంత్రాల్,కేంకాలి,హింగ్లా,ధ్వాళ్ళగర్, సిత్లా దేవతల్ని కోరారు. . పునర్వసు కార్తెలో మొదటి లేదా రెండవ మంగళవారం జరుపుకునే ఈ పండుగ ఇండ్లలో కాకుండా తండాకు దూరంగా ఏడుగురు దేవతల విగ్రహాలను (రాళ్ళను) ఎత్తుల వారీగా ఒక వరుస క్రమంలో పేర్చి నైవేద్యంగా ఘుగ్రి ఒక రోజు ముందు నాన బెట్టిన(జొన్నలు,పప్పు ధాన్యాలు) పెళ్లి కాని గిరిజన యువతులు సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం గొర్రె పోతులను గ్రామ గిరిజన పెద్దలు జర్రా పట్టించి బలి ఇచ్చారు.ఈ పండుగ ముఖ్యంగా పశువులు రోగాల నుండి ఏడుగురు దేవతలు కాపాడాలని గిరిజనులు నమ్మకం.ఈ కార్యక్రమంలో సూర్యతండ తాజా మాజీ సర్పంచ్ ఎల్.యాకు నాయక్ గిరిజన నాయకులు లాకవాత్ రెడ్యా నాయక్ భిక్షం, యాదగిరి, శ్రీను, రమేష్, రాంధాన్, యాదగిరి,రవి,శక్రు,రాము,బుజ్జి,సోనా,జమ్మ,సరోజ,రజిత,తదితరు లు గిరిజన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### భార్య పుట్టింటికెళ్ళిందని మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

కారేపల్లి,

జూలై09(జనంసాక్షి) :



పనికి వెళ్లకుండా నిత్యం మద్యం సేవిస్తూ కుటుంబాన్ని పట్టించుకోక పోవటంతో భార్య పుట్టింటికి వెళ్ళింది. దీంతో మనస్థాపంతో వ్యక్తి పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్న ఘటన కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...బాజుమల్లాయిగూడెంకు చెందిన సిరికొండ ప్రసాద్(40) సుతారి పని చేస్తుంటాడు. మద్యానికి బానిసైన ప్రసాద్ పనికి వెళ్లకుండా తాగి తిరుగుతుండటంతో భార్య సిరికొండ లక్ష్మి, భర్తతో గొడవ పడి పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్థాపంతో సోమవారం ఇంట్లో పురుగుమందు త్రాగి బయటకు వచ్చి గట్టిఅరుస్తూ పురుగుమందు త్రాగానని తెలిపాడు. దీంతో చుట్టుపక్కల ప్రసాద్‌ను 108 ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. దీనికి సంబంధించి భార్య సిరికొండ లక్ష్మి మంగళవారం పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొత్త చట్టాలపై లాయర్ల దీక్షకు ప్రజా సంఘాల సంఘీభావం

## ఏ చట్టమైన ప్రజాస్వామ్యక బద్ధంగా ప్రవేశపెట్టాలి: డాక్టర్ కెవి కృష్ణారావు



ఖమ్మం బ్యూరో,జులై9(జనంసాక్షి)
కేంద్ర ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి అమలులో వచ్చే విధంగా తీసుకొచ్చిన నూతన చట్టాల ను నిరసిస్తూ ఖమ్మం కోర్టు ఎదుట లాయర్లు తలపెట్టిన నిరసన దీక్షకు మంగళవారం ప్రజా సంఘాలు సంఘీ భావం ప్రకటించాయి. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు మాట్లాడుతూ కొత్త చట్టాల రూపకల్పన సందర్భంగా పార్టీలు , ప్రజా సంఘాలు, మేధావులు, విద్యావంతులు, లాయర్లను సంప్రదించ కుండా , చర్చించకుండా ఏకపక్షంగా చట్టాల అమలుకు పూనుకోవడం వల్ల తీవ్రమైన సంక్షోభం తో పాటు అమితమైన నష్టాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు . ప్రజాస్వామిక దేశంలో ఏ చట్టమైన ప్రజాస్వామ్యక బద్ధంగా ప్రవేశ పెట్టాలని అలా కాకుంటే ప్రజలకు తీవ్రమైన నష్టాలు జరుగుతాయని ఆరోపించారు . కేవలం తమ పార్టీ ఎదుగుదలకు తమ లబ్ధికి కేంద్ర ప్రభుత్వం లోని మధ్య జనతా పార్టీ భారతీయ జనతా పార్టీ చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. గతంలో పోలీస్ కస్టడీ 15 రోజులు కాగా నేడు ఈ కొత్త చట్టాల వల్ల 60 నుండి 90 రోజుల వరకు కస్టడీని పొడిగించడం వలస చట్టం ను గుర్తుకు తెచ్చుతుందన్నారు . సత్వర న్యాయం కోసం మరింత నాణ్యమైన న్యాయం కోసమే ప్రవేశ పెట్టాము అనే ఈ చట్టాలతో న్యాయం కాకుండా అన్యాయమే జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ చట్టాలను తాత్కాలికంగా వాయిదా వేసి, అందరితో చర్చించి, ఏకాభిప్రాయాన్ని సాధించి, అందరికీ ఆమోదయోగ్యంగా తీర్చిదిద్దిన అనంతరమే చట్టాల అమలుకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల బాధ్యులు బానోతు బద్రు నాయక్, ఇతర ప్రజాసంఘాల బాధ్యులు పుల్లూరు నాగయ్య , వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలి: సిఐటియు

పెనుబల్లి, జులై 9(జనంసాక్షి)
మధ్యాహ్న భోజనం కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటి యు ఆధ్వర్యంలో కార్మికులుమంగళవారం ర్యాలీ నిరహించారు,ఈ సందర్బంగా స్థానిక చలమాల సూర్యనారాయణ భవనం నుండి ఎమ్మార్వో కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం, వరకు మధ్యాహ్న భోజన కార్మికులు ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించారు,తహసీల్దార్ ప్రతాప్ , ఎంఈఓ వెంకటేశ్వరరావులకు వినతిపత్రం సమర్పించారు.సిఐటియు ఖమ్మం జిల్లా నాయకులు పి రమ్య మాట్లాడుతూ,కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలను తక్షణమే రిలీజ్ చేయాలని, కోడిగుడ్లకు బడ్జెట్ ఎక్కువ కేటాయించాలని, బిల్లులను ఇవ్వాల్సిన బాధ్యత అధికారులకు ఉందని ఆమె అన్నారు,సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు వు మాట్లాడుతూ,మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం పదివేలు రూపాయలు ఇవ్వాల, గత ప్రభుత్వం ప్రకటించిన గౌరవ వేతనంరెండు వేలను కూడా నేటి వరకు పెండింగ్లో ఉంచడం దురదృష్టకరమనిఅన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాజిరి శ్రీనివాసరావు, గాయం తిరుపతిరావు,సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యురాలు ఎం.నాగమణి, పెనుబల్లి మండలం మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు టీ.ధనలక్ష్మి,గరిడేపల్లి లక్ష్మి, చావలనీలమ్మ, రాణి, గరిడేపల్లి సుగుణ, నాగరత్నం, నాగేశ్వరావు, రాధ, దుర్గమ్మ, తదితరులుపాల్గొన్నారు.

# ప్రతి పౌర్ణమికి అరుణాచలం గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం గిరి ప్రదక్షిణకు వెళ్లాలనుకునే భక్తుల సౌకర్యార్థం ప్రతి నెల పౌర్ణమి రోజున సూర్యాపేట డిపో నుండి స్పెషల్ బస్సును ఏర్పాటు చేసినట్లు టీజీఎస్ ఆర్టీసి సూర్యాపేట డిపో మేనేజర్ డి.సురేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రానున్న పౌర్ణమిని పురస్కరించుకుని ఈ నెల 19న శుక్రవారం రాత్రి 8 గంటలకు సూర్యాపేట కొత్త బస్టాండ్ నుండి సూపర్ లగ్జరీ బస్ బయలుదేరుతుందని తెలిపారు.జూలై 20న శనివారం ఉదయం కాణిపాక చేరుకొని వరసిద్ధి వినాయకుని దర్శనం, సాయంత్రానికి గోల్డెన్ టెంపుల్ చేరుకొని అక్కడ అమ్మవారి దర్శనం అనంతరం రాత్రి 12 గంటల్లోపు అరుణాచలంకు బస్ చేరుకుంటుందని చెప్పారు.జూలై 21న ఆదివారం తెల్లవారుజామున గిరి ప్రదక్షిణ చేసుకొని మధ్యాహ్నం లోపు తిరువన్నామలై నవ శివలింగాల దర్శనం ఉంటుందని తెలిపారు.అదే రోజు సాయంత్రం 5 గంటలకు తిరుగు ప్రయాణమై మరుసటి రోజు జూలై 22న సోమవారం ఉదయం 9 గంటలకు సూర్యాపేటకు చేరుకోనున్నట్లు తెలిపారు.బస్ టిక్కెట్ ధర రూ.4 వేలు నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ అవకాశాన్ని సూర్యాపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి నెల పౌర్ణమికి అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్ సర్వీస్ ను నడుపనున్నట్లు తెలిపారు.ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందన్నారు.స్పెషల్ యాత్ర బస్సుల బుకింగ్ కొరకు ఇంచార్జ్ గరిణె ఏకాంబరం సెల్ నెంబర్ 7382836177, 9951613278లలో సంప్రదించవచ్చని తెలిపారు.మరిన్ని వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ - 9032153066, డిపో మేనేజరు - 7989225791 సెల్ నెంబర్ లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# భూమి కబ్జా కోసమే బోడ ప్రసాద్ ఆత్మహత్య నాటకం

## బానోతు లీలాబాయి ఆరోపణ

**ఖమ్మం టౌన్, జూలై 9(జనంసాక్షి)**
తన కూతురు లావణ్య కు చెందిన వ్యవసాయ భూమి కబ్జా చేసేందుకే బోడా ప్రసాద్ అనే వ్యక్తి ఆత్మహత్యా యత్నం తో నాటకాలు ఆడుతున్నారని లావణ్య తల్లి బానోతు లీలా బాయి ఆరోపించారు. మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రఘునాథపాలెం మండలం రజ్జబ్ అలీ నగర్ గ్రామంలో లో తనకు 7 ఎకరాల భూమి ఉండగా దానిని పసుపు కుంకుమ కింద తన కూతురు లావణ్య కూ ఇవ్వగా ఆమె వ్యవసాయం చేసుకుంటూ గత సంవత్సరం బోడ ప్రసాద్ కు కౌలుకు ఇవ్వడం జరిగిందన్నారు. కాగా భూమిని కబ్జా చేసేందుకు సోమవారం నాడు ప్రసాద్ పురుగు మందు సేవించి ఆత్మహత్య యత్నానికి దిగాడని ఆరోపించారు. తమను భయభ్రాంతులను గురి చేసి, తమ భూమిని తామే వదులుకునేలా ఆత్మహత్య నాటకానికి తెరలేపాడని విమర్శించారు. గ్రామ సర్పంచ్ శరత్ , ప్రసాద్ కు తమ్ముడు కాగా మరో 9 మంది నిందితులంతా బంధువులేనన్నారు. వారి అండదండలతో రెచ్చిపోయిన ప్రసాద్ కు ఈ సంవత్సరం కౌలుకు భూమి ఇవ్వకపోవడంతో మరింత పగ పెంచుకొని తమ మీద తీవ్రమైన ఒత్తిడి తీసుకునే క్రమంలో ఈ ఆత్మహత్య నాటకం చేశాడు అని ఆరోపించారు. ప్రసాదు తో పాటు అతడి కుటుంబ సభ్యులు మొత్తం తొమ్మిది మంది తమ భూమిలో ప్రవేశించి ఫెన్సింగ్ రాళ్ళను పీకేశారని ఈ విషయంపై రఘునాథపాలెం పిఎస్ లో కేసు పెట్టగా ఎఫ్ఐఆర్ అయిందని ఆ తర్వాత ఒకరోజు రాత్రి దొంగతనంగా తమ భూమిని ట్రాక్టర్ల ద్వారా చదును చేసి , విత్తనాలు నాటిన విషయంపై కూడా మరో ఎఫ్ఐఆర్ కూడా వారిపై నమోదయింది అన్నారు. ప్రసాద్ దగ్గర ఎలాంటి భూమికి సంబంధించిన ఆధారాలు లేవని లావణ్య దగ్గర పట్టాదారు పాస్ పుస్తకం ఉందని వెల్లడించారు. కాబట్టి అధికారులు ప్రసాద్ వేధింపుల పట్ల, బెదిరింపుల పట్ల , తమకు చేస్తున్న వత్తిడి వల్ల ప్రాణహాని ఉందని అధికారులు తమను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బానోతు కొటేశ్ నాయక్ పాల్గొన్నారు.




# బైపాస్ రోడ్డ్ పై నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

## సిపియం నేత వై విక్రమ్



**ఖమ్మంటౌన్, జులై9(జనంసాక్షి)**
ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డుకు నూతన బస్టాండ్ రావడంతో బైపాస్ రహదారిపై కనీస మున్సిపల్ ప్రమాణాలు పాటించకుండా, భవిష్యత్తులో ట్రాఫిక్ కు కూడా తీవ్ర ఆటంకాలు కల్గే విధంగా కడుతున్న నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలి అని %జూవీ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ డిమాండ్ చేశారు. మంగళవారం %జూవీ% పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ కు ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బస్టాండ్ రాకతో బైపాస్ రోడ్డు కు ఇరువైపులా బహుళ అంతస్థుల నిర్మాణాలు వేగంగా కడుతున్నారు అని, కానీ ఎక్కడా కనీస మున్సిపల్ ప్రమాణాలు పాటించకుండా డైరెక్టర్ గా బైపాస్ రోడ్డు మీదకు వచ్చి నిర్మాణాలు కడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ నిభందనలు ప్రకారం నిర్మాణాలు చేయకుండా కనీసం సెట్ బ్యాక్ లేకుండా, భద్రతా పరంగా చర్యలు తీసుకోకుండా భవనాలు కడుతున్నారు అని విమర్శించారు. కొద్దిమంది కార్పొరేషన్ అధికారులు చూసీ చూడనట్లు వదిలేసి వెళ్లిపోతున్నారు అని ఆరోపించారు. ఇలాగే నిర్మాణాలు కొనసాగిస్తే భవిష్యత్తులో ట్రాఫిక్ పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు అని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని బిల్డింగ్ లను కార్పొరేషన్ అధికారులు చెక్ చేసి నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. నిభందనలు ప్రకారం లేని బిల్డింగ్ లను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, భద్రం, నాగేశ్వరరావు, కృష్ణ, గుమ్మడి బిక్షం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

## ప్రతి రైతుకు రుణమాఫీతో పాటు రైతు బంధు వెంటనే విడుదల చేయాలి



**పెనుబల్లి, జులై9 (జనంసాక్షి)**

మే నెలలో ఇవ్వాల్సినటువంటి రైతు బంధుని, వర్షాకాలం అయిపోయిన తరువాత రైతులకు రైతు బంధు ఇస్తారాఅని బిజెపి మండల శాఖ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది, మంగళవారం పెనుబల్లిలో బిజెపిపెనుబల్లి మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలోపార్టీ బాధ్యులు మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో మే నెల చివరి లోపు రైతు బంధు వచ్చేదని,ఆ డబ్బులతో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సమకూర్చుకొని సకాలంలో పంటలు వేసేవారన్నారు,అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పడిన తరువాత రైతు బంధ్ వేయడంలో జాప్యం చేస్తుందని అన్నారు,మాది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడానికి ముందు బంగారం పెట్టి రుణాలు తీసుకున్న రైతులకురూ. 2లక్షల రుణమాఫీ చేస్తాము అని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ రోజు మాట మార్చి పట్టా దారు పాస్ బుక్ ల ద్వారా రుణం తీసుకున్న రైతులకే రుణ మాఫీ చేస్తామనిఅంటున్నారనిఅన్నారు, వెంటనే రైతు బంధు పథకాన్ని విడుదల చేసి, బంగారం ద్వార, పాస్ పుస్తకం అవకాశంలేని,రాని పహాణి ద్వారా రుణం తీసుకున్న రైతులకు కూడా రుణ మాఫీ చేయాలని భారతీయ జనతా పార్టీకాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది, ఈ కార్యక్రమంలో బి జె పి మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరసింహారావు,జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధు సూదన రావు, ఎస్సి మోర్చ మండల అధ్యక్షులు పేర్ల మహేష్,గాయం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆత్మహత్య పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### పోలీసు శాఖలో కులవివక్షపై సీఎం స్పందించాలి
### ఎస్ ఐ కుటుంబానికి న్యాయం చేయాలి
### తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) డిమాండ్




**వైరా, జులై 9 (జనంసాక్షి):**

చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని మరణించా డని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్య దర్శులు బానోతు బాలాజీ, భూక్యా వీరభద్రంలు డిమాండ్ చేశారు. అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 25 రోజుల కిందట నే తను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా సిపి కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి కుల వివక్ష వేధింపులను వివరించిన ఫలితం లేకుండా ప్రాణం పాయింది అని వారు తెలిపారు,పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే దళిత ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. సీఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబులు కొందరు వేధించిన తీరు వల్లే మనస్తాపానికి లోనయ్యి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. పోలీసు శాఖలో జరుగుతున్న కుల వివక్ష వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసుల శాఖలో ఈ వివక్ష కొనసాగితే గ్రామ సీమల్లో సాధారణ దళితులు, గిరిజనుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజురోజు కీ దళితులు, గిరిజనుల ప్రజలు, ఉద్యోగు లపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నా యని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పక డ్బందీగా అమలు చేయడంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వం లోపాలు ఉన్నాయని ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు . ఎస్సై కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో దళిత, గిరిజన ఉద్యోగులు ,ప్రజలపై ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలి

### ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్



**తల్లాడ జులై 09 (జనం సాక్షి):**

వాతావరణ కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, సమస్త జీవరాశి మనుగడ కోసం, భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేసేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడ మండల కేంద్రంలో 75వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్, రెవెన్యూ, పోలీస్ , ఫారెస్ట్ , పంచాయతీరాజ్.తదితర శాఖల అధికారులతో పాటు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసితో అత్యంత కోలాహలంగా.పోలీస్ స్టేషన్ ఆవరణలో, తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా రహదారి ప్రక్కన, కొత్తగూడెం రోడ్ లోని కోల్డ్ స్టోరేజ్ సమీపాన, వెంచర్లలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ మాట్లాడారు. , మనిషి మనుగడ కు పచ్చదనం ఎంతో ముఖ్యమని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలి, సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు పెంచాలన్నారు. మొక్కను నాటి, సంరక్షిస్తే జీవితకాలం ఆక్సిజన్ తోపాటు, పండ్లు, ఫలాలు అందిస్తాయని తెలిపారు.మొక్కలు పెంచితేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని అన్నారు. ప్రతిఒక్కరు ఒక మొక్క నాటాలని, నాటిన మొక్కను సంరక్షించాలని అన్నారు. విద్యార్థులు ఉత్తమ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని అన్నారు. ఈ సందర్భంగా మంగాపురం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జర్లపూడి చింటూ మౌనిక దంపతులు, పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే మట్టా రాగమయిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం 75వ వనమోత్సవం సందర్భంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించటం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వివిధ శాఖల అధికారులు , ఆశ ,అంగన్వాడి వర్కర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులతో కలిసి హైవే ప్రధాన రహదారిపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్, స్థానిక ఎస్సై బి కొండలరావు, ఫారెస్ట్ రేంజర్ అరవింద్,ఎంఈఓ దామోదర్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీఈఓ కొండపల్లి శ్రీదేవి, నీలాద్రి దేవస్థానం డైరెక్టర్ బొడ్డు రామ లక్ష్మణ్ గౌడ్ తదితరులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, హెచ్చి కృష్ణారెడ్డి , మొక్క బసవయ్య గౌడ్, సమ్మెట రామకృష్ణ గౌడ్, బొడ్డు వెంకటేశ్వరరావు గౌడ్,అనుమాల చిన్ని కృష్ణగౌడ్, రాయల రాము, పాల నాగిరెడ్డి, గణేశుల రవి వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా..

**మధిర ఆర్.సి. జులై 09. (జనంసాక్షి)**

మధ్యాహ్నం భోజనం కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజకార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంవెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.మధ్యాహ్నం భోజనం కార్మికులకు యూనిఫాం ఇవ్వాలని కోరారు. వీరికివంట సామాగ్రి సప్లై చేయాలని కోరారు ప్రతినెల వీరికి ఇతర ఉద్యోగస్తులతో పాటు జీతం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులురాధాకృష్ణ, పడకంటి మురళితోపాటు ఇతర సిఐటియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.ధర్నా వద్దకు చేరుకున్న పోలీస్ సిబ్బంది శాంతి భద్రతలకు ఇబ్బంది కలిగించవద్దని తెలిపారు.



## స్మార్త , వైదిక పురోహితుల మీద అవహేళనగా మాట్లాడిన వ్యక్తి మీద క్రిమినల్ చర్యలు తీసుకోండి



**ఖమ్మంటౌన్,జులై9(జనంసాక్షి)**

ఖమ్మం పట్టణ పురోహిత సంఘం అధ్యక్షులు మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం వన్ టౌన్ ఎస్ఐ సాయి కుమార్ కి వినతి పత్రము సమర్పించడం జరిగినది . పురోహిత సంఘం అధ్యక్షులు మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ దాసు పైలా అనే మూరు?డు , పురోహితుల మీద సభ్యత , సంస్కారం లేకుండా మాట్లాడడం హేయమైన చర్య అని , నీవు సంస్కారహీనుడువని , నీలాంటివారు వైష్ణవ జాతికే తలంపుగా తయారయ్యారని , ఇకనైనా నీ అహంకారపూరిత మాటలు , విరమించుకొని యావత్ బ్రాహ్మణ పురోహితులకు క్షమాపణ చెప్పాలని , లేనిపక్షంలో దాసు పైలా మీద , న్యాయ పోరాటానికి కూడా వెనకాడబోమని హెచ్చరించడం జరిగినది . పురానికి హితువు చేసే పురోహితుల మీద సాత్వికుల మీద , విమర్శలు చేయడం , తన పతనానికి తానే కారణమవుతాడని హితవు పలకడం జరిగినది . ఈ వినతి పత్రం కార్యక్రమంలో పురోహిత సంఘ కన్వీనర్ మారుతి శేష ఫణి కుమార్ శర్మ , కార్యవర్గ సభ్యులు ఇంగువ అజయ్ కుమార్ శర్మ , సహాయ కార్యదర్శి జిలుగుల సతీష్ శర్మ , వైష్ణవ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొదమసింహం రవి కిరణాచార్యులు , వైష్ణవ సేవా సంఘం నాయకులు శ్రీ రాయపురం రామకృష్ణ , పురోహిత సంఘ సభ్యులు గూడా యోగి శర్మ తదితరులు పాల్గొనడం జరిగినది .



## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కాల్వ సుజాత నియామకం పట్ల హర్షం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఆర్యవైశ్యులు**

**తుంగతుర్తి జులై 9 (జనంసాక్షి) :**
రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా కాల్వ సుజాత నియామకం పట్ల మండల ఆర్యవైశ్యుల నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను పట్టించుకున్న పాపాన పోలేదని, మొదటిసారిగా రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటుచేసిన సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుతో ఆర్యవైశ్యులకు విద్యా, వైద్యం, ఉద్యోగాల నియామకాల్లో రిజర్వేషన్లు అందుతాయని, ఆర్య వైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ బండారు దయాకర్, ఈగల లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న, పోలవరపు సంతోష్, ఓరుగంటి అంతయ్య, సత్యనారాయణ, బండారు నాగన్న, తల్లాడ శ్రీను, తల్లాడ కేదారి, తల్లాడ బిక్షం, తల్లాడ శ్రీహరి, రాజు, సత్యనారాయణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం



**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్పందన జూనియర్ కళాశాలలో జూలై 9న జాతీయ విద్యార్థి దినోత్సవం విద్యార్థులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని, విద్యార్థులంతా దేశ ధర్మ రక్షణకై పని చేయాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాల న్నారు.

## నిజాముద్దీన్ దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే మందుల సామేలు

**తుంగతుర్తి జులై 9 (జనంసాక్షి) :**
రాష్ట్ర రాజధాని ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ దర్గాను మంగళవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సందర్శించారు. ఈ మేరకు ఆయన భక్తిశ్రద్ధలతో తన మొక్కును చెల్లించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల నాయకులు కందాల సమరం రెడ్డి . షేక్ ఇంతియాజ్ , భూపతి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్లు పెంచే వరకు రాజీలేని పోరాటం

**- వి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి**



**మునగాల జూలై 9(జనంసాక్షి):**
అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచే వరకు రేవంత్ సర్కార్ పై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు. మంగళవారం మునగాల మండలం కలకోవ గ్రామంలో నిర్వహించిన ఆ సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గిద్దె రాజేష్ మాట్లాడుతూ, త్వరలోనే పెన్షన్ పెంపు సాధనకై ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నుంచే తమ పోరాటాన్ని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ఈనెల 21, 22, 23 తేదీల్లో వరంగల్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో ఉద్యమ కార్యచరణ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులు వృద్ధులు వితంతువులు గీత కార్మికులు బీడీ కార్మికుల పెన్షన్లు పెంచే వరకు రేవంత్ సర్కార్ పై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని గిద్దె రాజేష్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన నెల నుంచే ఆసరా పెన్షన్లు పెంచుతామని చెప్పిన నాటి పిసిసి అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచకుండా తాత్సారం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్యబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు గోగుల శేఖర్ రెడ్డి, మునగాల మండల అధ్యక్షుడు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, గుంటి శివ కుమార్, ఆరూరి బాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ వైద్యానికి పెద్దపీట

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం**

**బీపీ షుగర్ పరీక్షలు సైతం నిర్వహించిన లయన్స్ క్లబ్ దేవరకొండ**

**కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ**

**వర్షాకాల సీజన్ లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రపత్తంగా ఉండాలి**



**దేవరకొండ జులై 9 జనంసాక్షి**
దేవరకొండ పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కట్ట కొమ్ము తండాలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలతో బీపీ షుగర్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పేదల చెంతకు లయన్స్ క్లబ్ శిబిరాల ద్వారా వైద్యం ఆరోగ్యం పై సెమినార్లు సైతం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 20 మందికి శాస్త్ర చికిత్స చేయడానికి గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ వస్కుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరు నిరంజన్, జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, గ్యాట్ మెంబర్ గాజుల రాజేష్, డిసి పగిడిమర్రి శ్రీనివాస్, వనం శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య , ఆప్తమాలిస్ట్ వైద్య అధికారులు , ఆశ, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## పారిశుద్ధాన్ని మెరుగు పరిచండి

### డీపీవో డీ సురేష్ కుమార్..

**ఆత్మకూరు (యస్ ) జులై 9 జనంసాక్షి :**
గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించి పారిశుధ్యన్నీ మెరుగు పరచాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ ఆదేశించారు. మండల పరిధిలోని నెమ్మికల్ పశువుల సంత పరిసరాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్బంగా సంత సమీపంలోని వీదుల్లో అపరిశుభ్ర పరిస్థితిని చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అంతకు ముందు గ్రామంలో మొక్కలను పంపిణి చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండి. హసీం, పంచాయతీ కార్యదర్శి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం సీనియర్ నాయకుడు మృతి

**ఆత్మకూర్ ఎస్..జనం సాక్షి**
మండల పరిధిలోని గట్టికల్ గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ మోరపాక మల్లయ్య 98. అనారోగ్యం తో మంగళ వారం మృతి చెందారు. వారి పార్థివ దేహానికి జిల్లా కమిటీ సభ్యుడు దండా వెంకట రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మల్లయ్య మృతి పట్ల గ్రామ కార్యదర్శి రాచకొండ సైదులు కమిటీ మెంబర్స్ సీనియర్ కామ్రేడ్ గుండు అబ్బయ్య ,గుండు లింగయ్య,చిన్న లింగయ్య రంగు పూలమ్మ, గుండు బుచ్చమ్మ, గుండు రమేష్ మడ్డి పెద్దబ్బయ్య, మద్దికుంట్ల బిక్షం నివాళులర్పించారు. గ్రామ సిపిఎం అభిమానులు కార్యకర్తలు అందరూ ఘనంగా నివాళులు నివాళులు అర్పించినారు. మృతుడు మల్లయ్య కు భార్య ముగ్గురు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం పరిశుభ్రతను పాటించండి, వ్యాధులను తరిమికొట్టండి కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో గల పబ్లిక్ టాయిలెట్లను, పరిసరాలను శుభ్రపరుస్తూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల దరిచేరకుండా పరిశుభ్రతను పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధు లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్, జ్యోతి శ్రీవిద్య కరుణాకర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, జవాన్ కొండేటి వెంకన్న, మల్లేష్, స్వచ్ఛ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రమణ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జర్నలిస్ట్ రమణ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం సమీపంలోని కెటీ అన్నారంలో టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చలసాని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూ.23 వేల ఆర్థిక సహాయాన్ని రమణ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిజం విలువలకు కట్టుబడి ఉన్న రమణ ఎంతో మందికి ఆదర్శం అన్నారు. పేదరికంలో ఉన్న నీతి నిజాయితీలతో కూడిన జీవితాన్ని గడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలివేలు భీమ్ రెడ్డి, టీయూడబ్ల్యూజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు బత్తుల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్, కార్యదర్శి మల్లేష్, గుడిపూడి రామకృష్ణ, సుంకరబోయిన వెంకన్న యాదవ్, జానపాటి శంకర్ యాదవ్,ఉయ్యాల నరసయ్య, వేణుమాధవ్, కాటం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి పెనుయేలు సంఘం ఆర్థిక సహకారం

## - జనంసాక్షి కథనానికి అపూర్వ స్పందన



మునగాల, జూలై 9(జనంసాక్షి): గత శనివారం జనంసాక్షిలో జిల్లా మొదటి పేజీలో ప్రచురితమైన " పేద కుటుంబానికి పెద్ద కష్టం " అనే శీర్షిక ద్వారా ఎంతో అపూర్వ స్పందన లభించింది. మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన మాదాసు నాగయ్య - భాగ్యమ్మల పెద్ద కుమారుడు దిలీప్ కుమార్ కిడ్నీలు చెడిపోయి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఖరీదైన వైద్యం అందిస్తుండగా, అదే బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన ప్రముఖ క్రైస్తవ సంఘం పెనుయేలు వర్షిప్ సెంటర్ సంఘకాపరి బిషప్ డాక్టర్ జె సుదర్శనం జనంసాక్షి పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి మంగళవారం వారి దాతృత్వ హృదయాన్ని చాటుకున్నారు. 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ సంస్థ సెక్రటరీ ఎం. రాజేష్ ద్వారా బరాఖత్ గూడెం గ్రామ పెనుయేలు సంఘస్తులు జె. భాగ్యమ్మ, కుమ్మరి వెంకన్న, కుమ్మరి మైసమ్మ, సరోజిని, పెద్ద బుజ్జి(రోజా), ఇ. ఉదయ్, ఎల్. నతానియేలు కలిసి దిలీప్ కుమార్ తల్లి భాగ్యమ్మకు అందజేశారు. పెనుయేలు సంస్థ తమ కుమారుడికి చేసిన సహాయానికి దిలీప్ కుమార్ తల్లి భాగ్యమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు దాతల నుండి దాదాపు 1 లక్ష 50 వేలకు పైగా సహాయమందినట్లు ఆమె తెలిపారు. తన కుమారుడి ప్రాణాలు కాపాడేందుకు ఇంకా దాతలు ముందుకు రావాలని తల్లి భాగ్యమ్మ వేడుకుంటున్నారు. దిలీప్ కుమార్ ఫోన్ పే నెంబర్ 8186824023.

# కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



సంస్థాన్ నారాయణపురం. జూలై 9. జనంసాక్షి. సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు కోడూరు బీరయ్య కురుమ ఆధ్వర్యంలో రైతుల సమస్యల పైన ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అన్ని రకాల పంటలకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి. 15వేల రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేయాలని. ఎలాంటి కండిషన్స్ లేకుండా రెండు లక్షల రైతు రుణాలను మాఫీ చేయాలని. కౌలు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా 15000 సహాయాన్ని తక్షణమే అమలు చేయాలని. రైతులు పండించే ప్రతి పంటకు ఫసల్ బీమా యోజనను వర్తింపజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బచ్చనబోయినా దేవేందర్ యాదవ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు భాస్కర్ నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు నందగిరి జగన్, జిల్లా నాయకులు జక్కర్తి బిక్షం వంగరి రఘు, బిజెపి మండల కార్యదర్శి భూస శ్రీను, కట్కూరి లక్ష్మీ వెంకట వెంకటేష్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉప్పాగుల గిరిబాబు, వెలిజాల శీను, బద్దం యాదయ్య, బచ్చనబోయిన రాజు, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గంజి సునీల్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథరెడ్డి, మారసాని సాయి, బద్దం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల అన్నం పెట్టిన ఎస్ఓను సస్పెండ్ చేయాలి..

నల్గొండరూరల్, జూలై 09(జనంసాక్షి) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా త్రిపురారం మండలం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గత వారం రోజులుగా విద్యార్థులు తినే భోజనంలో పురుగులు వస్తున్నాయని చెప్పి ఎస్ ఓ కు ఎంత చెప్పినా వినకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడం జరిగింది. పురుగులతో భోజనం చేసిన విద్యార్థులు వాంతులు విరోచనాలతో ఇబ్బందులకు గురి కావడం జరిగింది. ఈ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గతంలో గాని ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభంలో గానీ ఇప్పటివరకు మెనూ పాటించని పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం విద్యార్థులకు మెనూ అందించడంలో చాలా లోపం జరుగుతుంది. స్వయంగా జిల్లా కలెక్టర్ అన్నిరకాల సంక్షేమరంగాలకు మీటింగు పెట్టి ప్రత్యక్షంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని చెప్పిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల ఎస్ ఓ మేడమ్ వైఖరిలో ఎటువంటి మార్పు రావడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను పర్యవేక్షించాల్సిన జిల్లా అధికారి జి సి డి ఓ డి వో నల్గొండ డిఇఓ ఆఫీస్ కే పరిమితమైంది. తప్ప విద్యార్థుల బాగోవులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కనుక ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ పేద మధ్యతరగతి విద్యార్థుల తరపున చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నాం. సమగ్ర విచారణ జరిపి త్రిపురారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ ని పర్యవేక్షించని జిసిడిఓను తక్షణమే సస్పెండ్ చేయాలని పేద విద్యార్థుల తరపున విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ సమావేశంలో చందు, నవీన్ ,వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి పొందడం అభినందనీయం



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పొందడం అభినందనీయమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు.జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వర టాకీస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విజ్జిన్ రాయల్ లైఫ్ టీ స్టాల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్వహించే వ్యాపారం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని పొందేలా వారి అభిరుచి మేరకు చాయ్‌ని అందిస్తూ వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోనె రాజు, నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, గార్లపాటి వెంకట్ రెడ్డి, ఇస్రార్ అహ్మద్, లక్కపాక కృష్ణ, తలారి రాజేష్, నర్సింగ్ మహేష్, కమల్, బొజ్జ సంజయ్, డిఆర్, రహీమ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదులవాగుతండాలో వైభవంగా సీత్లా పండుగ

## - పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు



మునగాల, జూలై 9(జనంసాక్షి): మండలంలోని ఈదులవాగుతండాలో మంగళవారం జరిగిన సీత్లా పండుగలో ఆ గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత వైభవంగా సీత్ల పండుగను గ్రామంలో ఏడుగురు అమ్మవార్లను సీత్ల మాత ఆధ్వర్యంలో కొలువు దీర్చి పంట పైరు బాగుండాలని, గో సంపద బాగుండాలని, తండాలో ఎలాంటి అంటు రోగాలు రాకుండా ఆషాఢ మాసంలో శుక్లపక్షంలో బంజారాలు జరుపుకునే పండగ సీత్ల పండుగ. తండాలో మహిళలు ఎక్కువ మంది లంబాడీ దుస్తులు ధరించి, అమ్మ వార్లకు నైవేద్యం వండి, బోనాలు ఎత్తుకుని బంజార నృత్యం చేస్తూ తండా వాసులు భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా బయలుదేరి, అమ్మ వార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మ వారు దగ్గర మేక పోతులను బలి ఇచ్చి తండాకు ఎలాంటి అరిష్టం జరుగకూడదని వేడుకుంటారని ఆ గ్రామ మహిళలు తెలిపారు. సీత్లా పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, అందరూ కలిసి మెలిసి ఉండాలని, తండా వాసులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, గో సంపదతో, వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి రైతన్నలు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని వేడుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలి



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో వైద్యాధికారులు వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ జె.నరసింహా రావు అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలతో గ్రామాలలో సీజన్ వ్యాధులు విస్తరిస్తున్నాయని అన్నారు.ప్రజల రక్షణకు తక్షణ వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాలలో దగ్గు, జలుబు, జ్వరాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. డెంగ్యూ కేసులు కూడా జిల్లాలో నమోదు అవుతున్నాయని,ఈ పరిస్థితుల కారణంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసిపోతున్నాయని తెలిపారు.ప్రజలకు తక్షణ వైద్య సదుపాయాలు అందించడం కష్టంగా మారిందన్నారు.ఈ పరిస్థితుల్లో జిల్లా వైద్య అధికారులు తక్షణమే స్పందించి సీజన్ వ్యాధుల ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నుండి ప్రజలను రక్షించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలను అందించడం ప్రభుత్వ బాధ్యత అని, తక్షణమే గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు అవసరం

## - రేపాల ప్రాథమిక కేంద్రం డాక్టర్ శ్రీశైలం



మునగాల, జూలై 9 (జనంసాక్షి): గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రపరచుకోవాలని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీశైలం అన్నారు. మంగళవారం వైద్య సిబ్బందితో మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. దగ్గు జలుబు సోకి ఉన్న వారిని గుర్తించి టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఇంటి ఆవరణలో నిల్వ ఉన్న వర్షపు నీళ్లను ఆరు బయటికి వెళ్లే విధంగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడువాయి పల్లె దవాఖాన డాక్టర్ వైష్ణవి, పిహెచ్ఎన్ శారద, ఏఎన్ఎం సుచరిత, ఆశావర్కర్లు కళమ్మ, షఫీ, రునిషా, హుసేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పొదెం వీరయ్య నియామకం

## సంబరాలు చేసిన పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పినపాక, జులై 09 (జనంసాక్షి):** పిసిసి ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్యకు తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో బయ్యారం క్రాస్ రోడ్ లో విజయోత్సవాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి జై పోదేం వీరన్న నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి క్రాస్ రోడ్ జంక్షన్ లో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రామనాథం మాట్లాడుతూ.. నీతికి నిజాయితీకి కట్టుబన్న విలువలకు నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం పోదేం వీరయ్య అని కొనియాడారు. అడవి తల్లి బిడ్డగా పేరున్న వీరన్న, ఏజెన్సీలో నెలకొన్న పోడు భూముల వివాదాలు సమర్థవంతంగా పరిష్కరిస్తారనే నమ్మకంతో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. ఎందరు పార్టీలు మారినా ఎన్ని కుట్రలు చేసినా, తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ఎన్నటికీ వీడలేదని.. వీరన్న విధేయతకు మెచ్చి రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ జక్కా వెంకటేశ్వర్లు,మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ మదర్ సాహెబ్, ఎస్టీ సెల్ నాయకులు కొమరం రమేష్, యాలం బుజ్జిబాబు, రైతు కిసాన్ నాయకులు ఏలూరి వెంకట రెడ్డి, సీనియర్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లూరి కాంతారావు, వంక నరసింహ రావు, కాయం జగపతి రావ్, కొమరం వెంకటేశ్వర్లు, మునిగల వెంకటేశ్వర్లు, స్వతంత్ర రెడ్డి, చెట్టిపల్లి గంగరాజు, యువనాయకులు కొండేరు సంపత్, బోడ లక్ష్మణ్ రావ్, గిద్దె వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థకు బొగ్గు గనులు కేటాయించాలి

## కోయగూడెం ఓసి-3 బ్లాకు వేలాన్ని రద్దు చేయాలి : సీఐటీయు డిమాండ్





**టేకులపల్లి, జులై 9 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో బొగ్గు గనులను సింగరేణి సంస్థకు కేటాయించాలని, బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మందా నర్సింహారావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి లు డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన కోయగూడెం ఓసిలో జరిగిన ఫిట్ మీటింగ్ లో వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థను కాపాడుకోవడం కోసం ఐక్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకోడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు.వేల కోట్ల రూపాయల లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థకు నష్టం చేస్తున్న బిజెపికి వ్యతిరేకంగా జరిగే పోరాటం లో రాష్ట్ర ప్రభుత్వం ఎటువైపు ఉంటుందో తేల్చుకోవాలన్నారు. బిజెపికి వత్తాసు పలికితే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనవద్దని కోరారు. సింగరేణి సంస్థలో ఉన్న కార్మిక సంఘాలు సంస్థ పరిరక్షణా కోసం వేలాన్ని వ్యతిరేకిస్తూ ఐక్యంగా పోరాడుదా మని పిలుపునిచ్చారు. కోయగూడెం ఓసి-3 బ్లాకు వేలాన్ని రద్దు సింగరేణి సంస్థకు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఏ నబి,గుగులోత్ రాంచందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నర్సింహా రావు,కుంజ రమేష్,పూనెం సురేష్, జి.బాలక్రిష్ణ కేవోసీ కార్మికులు పాల్గొన్నారు.

### ఘనంగా శీతులాభవాని పండుగ జరుపుకున్న

# అంజనాపురం గ్రామస్తులు





**బూర్గంపహాడ్ జులై 09 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామంలో ప్రకృతి దేవతలను ఆరాధిస్తూ పశుసంపద వర్ధిల్లాలని గిరిజన లంబాడీలు ఎంతో పవిత్రంగా జరుపుకునే శీతులాభవాని పండుగ మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ గిరిజనులకు ఎంతో ప్రధానమైన పండుగ శీతులాభవాని పండుగని, ఈరోజు తమ ఆరాధ్య దైవం శీతులాభవానీకి ప్రత్యేక పూజలు చేయడమే ఈ వేడుక ఉద్దేశ్యమన్నారు. గ్రామ పొలిమేరల వద్ద గిరిజనుల ఆరాధ్య దేవతలను ఏడుగురిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. ఈ వేడుకలో డీజే పాటలతో, డప్పు చప్పుడలతో యువత, మహిళలు, చిన్నారులు నృత్యాలు చేసుకుంటూ వెళ్లి, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవతలను కోరుకున్నామన్నారు. శీతులాభవాని పండుగను ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న గిరిజన లంబాడీలకు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే పండుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి..

**- పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**చంద్రుగొండ జూన్ 9(జనంసాక్షి):** మైనర్ బాలికపై లైంగిక దాడి చేసి గర్భవతిని చేసిన ఘటనపై మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. వివరాలు ఇలా ఉన్నాయి.. స్థానికంగా నివాసముండే ఓ యువకుడు తన ఇంటి సమీపంలో ఉండే ఓ మైనర్ బాలికను గర్భవతిని చేశాడు. ఇటీవలే బాలికకు కడుపునొప్పి రావడంతో కొత్తగూడెం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. చికిత్సలో భాగంగా ఆస్పత్రిలో జరిపిన వైద్య పరీక్షల్లో బాలిక గర్భవతి అని వైద్యులు తెలపడంతో బాలిక కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మాచినేని రవి తెలిపారు.

# అఖిల భారత కిసాన్ సభ జిల్లా కార్యదర్శిగా పాండవుల బిక్షం..

**బూర్గంపహాడ్ జులై 09 (జనంసాక్షి) :** అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శిగా పాండవుల బిక్షం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అఖిల భారత కిసాన్ సభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2 వ మహాసభలు దుమ్ముగూడెం మండలం గంగోలులో నిర్వహించారు. మహాసభల అనంతరం జిల్లా నూతన కమిటీని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పస్య పద్మ, భాగం హేమంత్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఆధ్వర్యంలో అఖిల భారత కిసాన్ సభ జిల్లా కార్యదర్శిగా పాండవుల బిక్షం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు చేపడితే సమస్యల మీద రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకత్వం కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరిఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు..



మణుగూరు, జులై 09 (జనంసాక్షి) ప్రజలకు సేవ చేయడం లోనే సంతృప్తి ఉంటుందని భావించిన గొప్ప మహిళ నాయకురాలు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అని ఎస్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్కే ఆరిఫ్ పాషా పేర్కొన్నారు. మంగళవారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదవారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడుతూ అక్క అని పిలిస్తే అక్కున చేర్చుకునే గొప్ప మనసున్న నాయకురాలు సీతక్క అని కొనియాడారు. కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా ఎంతోమందికి నిత్యవసర సరుకులు, బియ్యం, పంపిణీ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. అతి తక్కువ కాలంలో రాజకీయ రంగంలో అంచలంచెలుగా ఎదిగారు. కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టం వచ్చినా ఉండగా నిలబడే అక్కకు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వారపు సంత వేలం పాట..



**బూర్గంపహాడ్ జులై 09 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్ర వారపు సంత వేలం పాట విజయవంతంగా మంగళవారం ముగిసింది. బూర్గంపహాడ్ గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఈవో కొమరం సమ్మయ్య అధ్యక్షతన ఎంపీ ఓ సునీల్ శర్మ ఆధ్వర్యంలో సంత పాటను ఒకలక్ష 94వేల రూపాయలకు మండల కేంద్రం గౌతపురం కాలనీకి చెందిన ఎస్.కె మీరావలి కైవసం చేసుకున్నారు. ఈసంవత్సరం కనీస మద్దతు పాట రూ లక్ష ఇరవై నాలుగు వేలుగా నిర్ణయించారు. సంత వేలం పాటను ఒక లక్ష 24 వేల రూపాయల నుండి ప్రారంభించారు. అంతకుముందు గ్రామపంచాయితీ ఆవరణలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లను వేలం పాటను ఖరారు చేయగా డిపాజిట్ దారులు షాపింగ్ కాంప్లెక్స్ లను పాట పాడుకోపోవడంతో షాపింగ్ కాంప్లెక్స్ ల వేలం పాట వాయిదా వేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరల ఎప్పుడు నిర్వహిస్తామనేది తరువాత తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జోరు వర్షం

-నిలిచిన రాకపోకలు
- ఉప్పొంగిన పుణ్యేపువాగు



**ఆళ్లపల్లి జులై 9 (జనంసాక్షి):**
జోరుగా కురుస్తున్న వర్షానికి అనిశెట్టిపల్లి శివారులోని పుణ్యేపువాగు చప్టా పైనుండి భారీ వరద ప్రవాహం రావడంతో జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో మండల కేంద్రానికి రావలసిన వాహనదారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి సంవత్సరం కురుస్తున్న భారీ వర్షాలకు పుణ్యేపువాగు ఉప్పొంగడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రయాణికులు వాపోతున్నారు. అటు జిల్లా కేంద్రానికి సుమారు పది కిలోమీటర్ల, దూరంలో ఈ పుణ్యేపువాగు ఉంది. మండల కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరంలో ఈ వాగు ఉంది. అడవి మార్గంలో ఉండడం వల్ల ఉధృతంగా ప్రవహించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు. వృద్ధులు గర్భిణి స్త్రీలు సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోతున్నారు. అదేవిధంగా మండలంలోని కిన్నెరసాని ,జల్లేరు ,కోడెల వాగులోకి వరద ప్రవాహం పెరిగింది. కొన్ని ప్రాంతాలలో రాకపోకలు నిలిచిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పుణ్యేపువాగు వద్ద బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నారు.

# మండల కేంద్రం లో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ..

- చిన్నపాటి వర్షానికి జలమయమైన రోడ్లు..
- సీజనల్ వ్యాధులు విజృంభించక ముందే అధికారులు చర్యలు చేపట్టాలి..





**పినపాక, జులై 09 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల%శీ%, ఎస్సీ కాలనీలోని నివాస గృహాలు గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలమయమయ్యాయి. గతంలో పాలించిన ప్రజాప్రతినిధులు ముందు చూపు లేకుండా డ్రైనేజీలలో మట్టితో పూడ్చి వేయడం మూలాన నేడు కాలనీ ప్రజలు వర్షం నీటిలోనే బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుకునే పరిస్థితి నెలకొంది. మండలంలో చాలా గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు అనేకం, కానీ మండల కేంద్రంలో మాత్రం పరిస్థితి విభిన్నం. ఉన్న డ్రైనేజీని మట్టితో పూడ్చటం మూలాన వర్షం నీరు ఇంటి పరిసరాల్లో నిల్వ ఉండటం దోమలు స్వైర విహారం చేస్తుండటంతో ప్రజలు డెంగ్యూ ,మలేరియా ఇతర విష జ్వరాలు వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, స్థానిక ఆశా కార్యకర్తలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలి అని చెబుతుంటే పాలకులు ముందు చూపు లేకపోవడం మూలాన జనావాసాలు జలదిగ్బంధంలో చిక్కుకున్న పరిస్థితి నెలకొంది. కూతవేటు దూరంలో మండల కార్యాలయాలు, అధికారులు ఉన్నా కూడా నియోజకవర్గ ,మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ, గ్రామంలో పరిశుభ్రత పరిస్థితి చాలా దుర్భరంగా ఉంది.వర్షాలు పెరగకముందే పినపాక పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో, స్థానిక సెక్రటరీ ఉమామహేశ్వరరావు తక్షణమే చొరవచూపి సమస్యను పరిష్కరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకుంటే తమ ఆరోగ్యాన్ని కాపాడిన వారవుతారని గ్రామస్తులు కోరుకుంటున్నారు. సంబంధిత అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాలి.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్ని అంధకారంలోకి నెట్టింది

**ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గళ్ళ సత్యనారాయణ**

**ఖమ్మం జూన్ 9(జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన ఆధ్వర్యంలో ఖమ్మం బిజెపి కార్యాలయంలో ఎస్సీ మోర్చా ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గళ్ళ సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి, ఖమ్మం ఎస్సీ మోర్చా ఇన్చార్జి సనే ఉదయ్ ప్రతాప్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పేరుమలపల్లి విజయరాజు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో అబద్ధపు హామీలతో అమాయక ప్రజలను రైతులను బడుగు బలహీన వర్గాల ప్రజలను లేనిపోని ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా ఇంతవరకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్సీ మోర్చాకి అండగా ఉండి ఎస్సీలకు అన్యాయం జరుగుతుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సన్నీ ఉదయ ప్రతాప్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకునే హాస్టల్ లో వసతులు కూడా ఏర్పరచకుండా పట్టించు కోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నా ఈ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతి హాస్టల్ ని విజిట్ చేసి కలెక్టర్ కి వినతి పత్రాలు ఇవ్వాలని చెప్పారు విజయ రాజు మాట్లాడుతూ తక్షణమే ఎస్సీలకు సబ్ ప్లాన్ ఎస్సీ కార్పొరేషన్ నిధులు అందించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతమల్ల వీరస్వామి, బండ్ల రీజన ప్రతాప్, దేవరకొండ కోటేశ్వరావు, కందుల శ్రీకృష్ణ, సికిందర్, వెంకటేశ్వర్లు, తగరం శ్రీనివాస్, సంజీవరావు, మధు, వీరబాబు, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.





# ముదిరాజులకు ప్రభుత్వం మొండి చేయి చూపొద్దు

**భాష బోయిన భాస్కరరావు?**

**కోదాడ రూరల్, జులై 9(జనంసాక్షి)**
గత తెలంగాణ బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో ముదిరాజులకు ఎలాంటి గుర్తింపు లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గుర్తిస్తుందా లేదా అని రైతులు వర్షాల కోసం ఆకాశంలో మేఘాల కొరకు ఎదురుచూస్తున్నట్టుగా ముదిరాజులు ప్రభుత్వం వైపు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతున్నా కూడా ఎక్కడ ముదిరాజులకు పీఠం వేసిన దాఖలాలు కల్పించడం లేదు, కోదాడ హుజూర్నగర్ రెండు నియోజకవర్గాలలో అందించిన ముదిరాజుల సేవలు అంతా ఇంతా కాదు, గత 30 సంవత్సరాల నుంచి పార్టీల శ్రేయస్సు కొరకు అహర్నిశలు కష్టపడి గెలిపించిన దాఖలు కేవలం ముదిరాజులకు మాత్రమేఉన్నాయి అని రెండు నియోజకవర్గాల వ్యాప్తంగా 52వేల ఓట్లు కలిగి ఉన్న, ముదిరాజులకు ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందని ప్రతి ఒక్కరు కష్టపడి ప్రభుత్వాన్ని గెలిపించామన్నారు.పార్టీ శ్రేయస్ కోసం కష్టపడ్డ తమ వారికి ప్రభుత్వం ఏదో ఒక పదవులు ఇచ్చి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాషా బోయిన భాస్కరరావు అన్నారు.

# నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన..



**కూసుమంచి జూలై 9 (జనంసాక్షి) :**
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు పాలేరు నియోజకవరంలో బుధవారం పర్యటించనున్నట్లు కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ఒక ప్రకటన తెలుపగా , ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసిల రాష్ట్ర ఫోరమ్ అధ్యక్షుడు కొమురెల్లి ఆలింగా గోవింద్ రెడ్డి కోరారు ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ లో రైతు భరోసాపై జిల్లా స్థాయి వర్క్ షాప్ నకు హాజరవుతారని, మధ్యాహ్నం 3:30 గంటలకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం పోచారం, సాయంత్రం 4గంటలకు నాయకన్ గూడెంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత సాయంత్రం 4:30 గంటలకు ఈశ్వర మాదారంలో హై లెవెల్ బ్రిడ్జి, మంత్రి పొంగులేటి ప్రారంభిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ఆర్టీసీ ఆర్ఎం ను కలిసిన టిఎంయు నాయకులు

ఖమ్మం, (జనం సాక్షి):
ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ ను టీఎంయూ (తెలంగాణ మజ్దూర్ యూనియన్) నాయకులు మంగళవారం ఆర్ఎం కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆర్ఎంకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఆర్ఎం పర్యవేక్షణలో ఆర్టీసీ లాభాల బాట పట్టాలని వారు ఆకాంక్షించారు. కార్మికుల సమస్యల పట్ల ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందించి, కార్మికుల కష్టాలనుగుర్తించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఆర్టీసీ బలోపేతమే లక్ష్యంగా, సంస్థ అభివృద్ధికి తాము శక్తి వంచన లేకుండా పని చేస్తామని అన్నారు. నూతన ఆర్ఎం ను కలిసిన వారిలో టిఎంయూ జిల్లా నాయకులు చిదిరాల శ్రీనివాస్, సత్యం, జోనల్ నాయకులు గుర్రం శ్రీనివాస్, షరీఫ్ ఖమ్మం డిపో కార్యదర్శి మెరుగు రవీంద్రనాథ్, అధ్యక్షులు వినోద్ , చారి, నర్సిరెడ్డి,ఇల్లందు డిపో కమిటీ పాషా, బాబూరావు, కృష్ణయ్య, కొత్తగూడెం నుండి యాసర్ ఉన్నారు.





## సమస్యలపై ఎమ్మెల్యేకు ముస్లింల వినతి

కారేపల్లి, జూలై09(జనంసాక్షి) :
కారేపల్లిలోని షాదీఖానా, మసీద్, ఖబరస్తాన్ సమస్యలపై వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు వినతిపత్రం అంధజేశారు. డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సమక్షంలో ఎమ్మెల్యేను కలిసిన కారేపల్లి ముస్లింలు షాదీఖానాలో సరైన వసతులు లేక నిరుపయోగం ఉందని, మసీద్‌కు మరమ్మత్తులు చేయటానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), మండల కోఆప్షన్ ఎండీ.హనీఫ్, షాదీఖానా చైర్మన్ షేక్ షఫీ, మైనార్టీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ మజీద్‌పాషా(షేర్), మండల అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, నాయకులు షంషుద్దీన్, ఎస్‌కె.యాకూబ్‌అలీ, తౌహిద్, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లి రహదారిని బీటీ మార్చాలని ఎమ్మెల్యేకు వినతి

కారేపల్లి, జూలై09(జనంసాక్షి) : భాగ్యనగర్‌తండా నుండి పోలంపల్లి మీదిగా సింగరేణి సోలార్ ప్లాంట్ వరకు గల లింక్ రహదారిని బీటీగా మార్చాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్ మాస్‌లైన్) ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కు వినతిపత్రం ఇచ్చారు. మంగళవారం ఎమ్మెల్యేను కలిసిన మాస్ లైన్ నాయకులు పోలంపల్లి లింక్ రోడ్డు గుంతలు, కంకర తేలి రాక పోకలకు ఇబ్బందిగా పరిణమించిదన్నారు. భాగ్యనగర్‌తండా. పోలంపల్లి, పేరుపల్లి ప్రాంతాలకు చెందిన అనేక మంది ఈ రహదారి మీదిగా ఇల్లందు, రైతులు చేలకు వెళ్తుంటారని 2 కిలోమీటర్ల ఈ రహదారికి నిధులు కేటాయించి బీటీ రోడ్డుగా మార్చాలని వినతిలో ఎమ్మెల్యేను కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాస్‌లైన్ నాయకులు గుగులోతు.తేజా నాయక్, తాటి పాపారావు, ధరావత్ సక్రునాయక్, గుగులోతు రాము, పాయం వెంకటేశ్వర్లు, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ సన్న బియ్యం ఇవ్వాలి




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
అర్హులైన పేదలందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ప్రతి మనిషికి పది కేజీల చొప్పున ఇవ్వాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలని ఆదుకునేందుకు ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ చేస్తుందన్నారు.ప్రభుత్వం ఇస్తున్న దొడ్డు బియ్యం ప్రజలు తినలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు 14 రకాల నిత్యవసర సరఫరా చేయాలని కోరారు.సూర్యాపేట పట్టణంలో రేషన్ బియ్యం అక్రమంగా వ్యాపారం జరుగుతుందని, అక్రమ వ్యాపారం చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.అనేక మందికి రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.పట్టణ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, షేక్ జహంగీర్, మామిడి సుందరయ్య, పిట్టల రాణి, శశిరేఖ,జయమ్మ, కప్పల సత్యం తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన దేవరకొండ నూతన ప్రింట్ ప్రెస్ క్లబ్ సభ్యులు

### ప్రభుత్వానికి,ప్రజలకు వారధి జర్నలిస్టులు... ఎమ్మెల్యే

### ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానన్న ఎమ్మెల్యే

దేవరకొండ జనం సాక్షి జులై 9:
దేవరకొండ ప్రింట్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మంగళవారం రోజున ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు గాదె గిరిధర్ రావు,అధ్యక్షులుగా వైఎస్ కరుణాకర్, ప్రధాన కార్యదర్శి పసుపులేటి శివప్రసాద్, కోశాధికారి అవిరినేని శ్రీపతిరావు, ఉపాధ్యక్షులు జూలూరు వెంకటయ్య గౌడ్ లను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని,అలాగే ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని , అలాగే జర్నలిస్టుల సంక్షేమం కోసం, మరియు వారికి సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి జర్నలిస్టుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై ముందుకెళ్తానన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ని కలిసిన ప్రెస్ క్లబ్ కమిటీ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి, ప్రచార కార్యదర్శి,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రిటర్న్ టికెట్ బుక్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ



**కల్లూరు జూలై 09(జనం సాక్షి)** ఆర్టీసీ బస్సులలో రిజర్వేషన్ చేయించుకునే ప్రయాణికులు రిటర్న్ జర్నీ టికెట్ (తిరుగు ప్రయాణం టికెట్ )కూడా రిజర్వేషన్ చేయించుకున్నట్లయితే చార్జీలో 10% రాయితీ కల్పించినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్ చేయించుకునే సమయములోనే తిరుగు ప్రయాణానికి కూడా ఒకేసారి రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణికులు 10% రాయితీ పొందడానికి అర్హులు అని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ చేయించుకునే ప్రయాణికులు ఆర్టీసీ ప్రకటించిన పది శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు. సత్తుపల్లి నుండి విజయవాడ రూట్ లో డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులు తమ ప్రయాణం పూర్తయిన తర్వాత టికెట్ వెనుక పేరు ,ఫోన్ నెంబర్ రాసి డ్రైవర్ వెనుక భాగంలో ఏర్పాటు చేసిన లక్కీ డిప్ బాక్స్ లో టికెట్లను వేయగలరు. ప్రతి 15 రోజులకోసారి తీసే లక్కీ డ్రా లో ముగ్గురు మహిళలకు బహుమతులు అందించ నున్నట్లు ఆమె వివరించారు.ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం శుభప్రదం అని ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్ తో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని ఆమె కోరారు.

## వరి సాగులు స్వల్పకాలిక రకాల సాగుపై అవగాహన సదస్సు

పెన్ పహాడ్, జూలై 09 (జనం సాక్షి) బీ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి .కృష్ణ సందీప్ పాల్గొన్నారు
ఈ కార్యక్రమంలో తొలుత విత్తనాల ఎంపికపై అవగాహన కల్పించే కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పాటల ద్వారా వినిపించారు, అనంతరం వానా కాలంలో వరిలో స్వల్పకాలిక రకాల సాగుపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించారు వీటితోపాటు రైతులతో నేరుగా చర్చించారు. తదుపరి వరిలో స్వల్పకాలిక రకాల సాగుపై అవగాహన, అనుభవం ఉన్న రైతులతో మాట్లాడించారు. దీనిలో జగిత్యాల జిల్లాకు చెందిన డి గంగా రెడ్డి అనే రైతు తన అనుభవాన్ని తెలియజేశారు. అనంతరం ఇట్టి స్వల్పకాలిక రకాల సాగుపై శాస్త్రవేత్త డాక్టర్ గోన్యా నాయక్ మాట్లాడారు. అనంతరం వానాకాలం పంటలో కలుపు నివారణ, నిర్వహణ పై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఎం. మాధవి అవగాహన కల్పించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ వారి యొక్క సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ శాస్త్రవేత్తల అనుభవజ్ఞులైన రైతుల సలహాలు సూచనలతో రైతులు వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చివ్వేంల వ్యవసాయ అధికారిని ఆశకుమారి, ఆత్మకూరు వ్యవసాయ అధికారిని దివ్య, పెన్ పహాడ్ రైతు వేదిక క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని డి సంధ్య, నాలుగు మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు...



# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు

నేరేడుచర్ల (జనంసాక్షి)న్యూస్ :
నేరేడుచర్ల హైస్కూల్లో సంవత్సరాల తరబడి విద్యార్థులకు విద్యాబోధన చేసి ప్రమోషన్లు, బదిలీలపై వేరు వేరు పాఠశాలలకు వెళుతున్న ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. బదిలీపై ఇక్కడికి వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ప్రమోషన్లు, బదిలీలపై వెళ్తున్న వై. నరస కుమారి,పి. పద్మావతి, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, కళ్యాణి, స్రవంతి, భవాని, కృష్ణ ప్రసాద్, పిడి రవి, కల్పనలను ఘనంగా సత్కరించారు.పాఠశాలకు నూతనంగా విచ్చేసిన పి. వీరబాబు, జానకి రాములు,కె.వెంకట్ రెడ్డి,ఎన్. వెంకటేశ్వర్లు, భానుమతి, అశ్రుణ్ రామ్మూర్తి, బాలు బికోజి, నాగమణి, జానయ్యల కు స్వాగతంపలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కొరకు, వారి ఉజ్వల భవిష్యత్తుకై విద్యా సేవలందించే ఉపాధ్యాయులను విద్యార్థులు గుండెల్లో పెట్టుకొని జీవితకాలం గుర్తుంచుకుంటారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.సైదులు ఆర్. శౌరి, రషీద్ ఖాన్, వెంకటేశ్వరరావు, నరసింహారావు, మాధవి, అన్నపూర్ణ,కె.శ్రీనివాస్ .శ్రీనివాస్ రెడ్డి, నగేష్, లాల్ సాహెబ్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

